క్లుప్తంగా

తిర్లంగిలో పూజలు



కృపారాణి దంపతులను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

టెక్కలి: మహాశివరాత్రి సందర్భంగా టెక్కలి మండలం తిర్లంగిలోని శైవ క్షేత్రాల్లో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రామ్మోహన్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సన్మానించి సత్కరించారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పిట్ట శశిరేఖ

ఇచ్ఛాపురం రూరల్: మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి కారణం వైఎస్సార్‌సీపీ అందిస్తున్న సంక్షేమ నిధులేనని సర్పంచ్ పిట్ట శశిరేఖ అన్నారు. శుక్రవారం మండపల్లి కుమ్మరిపేటలో పంచాయతీ నిధులతో కుమ్మరి సామాజిక భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట మామయ్యరెడ్డి, సభాపతి భరత్ బెహరా, పి.వెంకటేష్, ధర్మాన వెంకటరావు, పి.తుంబ బెహరా, దమయంతి, ఊర్మిళ బెహరా, సంతాచారి భాస్కరరావు పాల్గొన్నారు.

ఆపదలో అండగా..



కిరమణి కుటుంబానికి నగదు అందజేస్తున్న సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురం గ్రామానికి చెందిన ఆశి కిరమణి కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో కేదారిపురం గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు రూ.46,500 నగదును బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు.

మండపం ప్రారంభం



ఆలయ ఆవరణలో మండపాన్ని ప్రారంభిస్తున్న దుద్ది శ్రీనివాసరావు

సోంపేట: కొర్లాంలోని తారకేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో మండపాన్ని సోంపేట రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు శుక్రవారం పునఃప్రారంభించారు. రూ.50 వేల సొంత నిధులతో శ్రీనివాసరావు ఇటీవల మరమ్మతులు చేపట్టారు. పలువురు భక్తులు శ్రీనివాసరావు సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



పూజలందుకుంటున్న వీరబ్రహ్మేంద్రస్వామి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ స్వర్ణకారుల సంక్షేమ సంఘ భవనంలో గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా శ్రీకంచి కామాక్షి స్వర్ణకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో లక్కోజు నిఖిల్ దంపడుతు, రాయల నళినీ కాంత్ దంపతులచే కల్యాణ వేడుక జరిపించారు. సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

కంచిలి: మండలంలోని మకరాంపురంలో షిర్డి సాయి ఆలయం 17వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బి.రమణసాయి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ ఆవరణలోని దత్తాత్రేయ స్వామి ఆలయ చతుర్ధ వార్షికోత్సవాన్ని కూడా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహిస్తామని, భక్తులు హాజరుకావాలని కోరారు.

శంభో శంకర!



టెక్కలి: రావివలస ఎండల మల్లికార్జునస్వామికి శీర్షాభిషేకాలు చేస్తున్న భక్తులు



ఇచ్ఛాపురం రూరల్: తిప్పనపుట్టుగ త్రికోటేశ్వర ఆలయంలో పంచామృతాభిషేకం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగాయి. వేకువ జామునుంచే భక్తులు శివయ్య దర్శనం కోసం బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంది. శివ భక్తులు విశేష పూజలు నిర్వహించారు. మహిళలు జాగారం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కంచిలి: మండపల్లిలో మహామృత్యుంజయ హోమంలో పాల్గొన్న దంపతులు



టెక్కలి: రావివలస మల్లన్న ఆలయానికి వెళ్తున్న భక్తులు



టెక్కలి: రావివలస మల్లన్న ఆలయం వద్ద పూజలు చేస్తున్న దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



టెక్కలి: ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఉమా రామ లింగేశ్వర ఆలయంలో పూజలు



వజ్రపుకొత్తూరు రూరల్: బెండిలో పూజలు అందుకున్న శ్రీ నందికేశ్వరుడు



సోంపేట: పూజలందుకుంటున్న వీరబ్రహ్మేంద్ర స్వామి



ఇచ్ఛాపురం: చిదంబరేశ్వరాలయం ఆవరణలో కుంకుమపూజలు చేస్తున్న భక్తులు



కాశీబుగ్గ: మహదేవపురం స్వయం భూలింగేశ్వరుడి వద్ద భక్తుల తాకిడి



కోటబొమ్మాళి: మల్లేశ్వర దేవాలయంలో భక్తుల రద్దీ



సోంపేట : బారువ కోటిలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద క్యూ లైన్లో ఉన్న భక్తులు



నందిగాం: ఉమా అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద దర్శనానికి వెళ్తున్న భక్తులు



కవిటి: కవిటిలో పూజలందుకుంటున్న చంద్రశేఖరస్వామి



కవిటి: రామేశ్వరాలయంలో సామూహిక రుద్రాభిషేకాలు



ఇచ్ఛాపురం రూరల్: శివమాల దీక్ష విరమణ చేస్తున్న భక్తులు



సంతబొమ్మాళి: నౌపడలో శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



కంచిలి: మకరాంపురం ఆలయంలో పూజలందుకొంటున్న శివుడు



పలాస: బొడ్డపాడు దేవాలయం వద్ద బారులు తీరిన భక్తులు



మందస: ఆనందగిరిమెట్టపై కీర్తనలు ఆలపిస్తున్న సంగీత కళాకారులు



వజ్రపుకొత్తూరు: బెండి నందికేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ



మందస : బస్టాండ్ వద్ద భక్తులకు అన్నదానం



ఇచ్ఛాపురం: నర్మదేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకాలు

మహిళా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



టెక్కలి: మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్, చింతాడ మంజు, జి.సుజాత తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



మందస: ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలి: మహిళా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం టెక్కలి నియోజకవర్గానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులను టెక్కలిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరిటే అందజేస్తున్నామని గుర్తు చేశారు. రాజకీయంగా ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తూ అత్యధిక శాతం మహిళలకే పట్టం కడుతున్నట్లు పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి మహిళలు సిద్ధం కావాలని కోరారు. తిలక్ మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో మహిళలను బూటక ప్రహామీలతో మోసం చేశారని గుర్తు చేశారు. మహిళలకు ప్రాధాన్యమిచ్చే సంక్షేమ పథకాలు ఏనాడైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పి.హేమలత, కె.పార్వతి, బి.దేవయాని, కె.ఇందిర, పి.సంతోషమ్మ, టి.మల్లమ్మ, జద్యాడ రమణమ్మ, ఆర్.బృందావతి, రాములమ్మ, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు మహాశక్తివంతులు

ఇచ్ఛాపురం రూరల్: మహిళలు మహాశక్తివంతులని, వారంతా విభిన్న రంగాల్లో పురుషులతో దీటుగా రాణిస్తున్నారని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇచ్ఛాపురం మండల మహిళా సమాఖ్య భవనం నుంచి ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా, కొళిగాం ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయుల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, శ్రీనివాసరావు, ఉప్పాడ పాపారావు, మినుచంద్ర, నిలిప్ పాడీ, శ్రీనివాస్ పాడి, జగ్గారావు, కేశవరావు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

మందస: అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని జెడ్పీటీసీ సవర చంద్రమ్మ అన్నారు. మందస మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ చంద్రమ్మ, ఎంఎంఎస్ అధ్యక్ష, కోశాధికారులు సవర కాంతమ్మ, బాలక విజయశ్రీతో పాటు బెస్ట్ వీఓఏ, వీఓ, ఎస్‌హెచ్‌జీ, ఎంఎస్ ఓబీలను సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు కిషోర్, ముఖలింగం, వీఓఏ, వీఓ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

వ్యవసాయ సహాయకులకు సన్మానం

సోంపేట: మహిళా దినోత్సవం సందర్భంగా సోంపేట వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సోంపేట: మహిళా వ్యవసాయ సహాయకులను సన్మానిస్తున్న అధికారులు



ఇచ్ఛాపురం రూరల్: మహిళా ఉపాధ్యాయుల్ని సత్కరించిన కొళిగాం హైస్కూల్ సిబ్బంది

భూసారాన్ని పరిరక్షించుకోవాలి



జీవామృతం వాడకాన్ని వివరిస్తున్న సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: జీవన ద్రవ్యంతో కూడిన భూసారాన్ని పరిరక్షించుకోవడం ప్రతి రైతు కర్తవ్యమని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జి మద్దిలి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం పాయితారి గ్రామంలో జీవామృతం తయారీపై రైతులకు, కృషి సఖిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవామృతం సేంద్రియ ఎరువు రసాయన ఎరువులకు గొప్ప ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. వీటి వాడకంతో భూమిలో వానపాములు చైతన్యవంతమై అన్ని రకాల పోషకాలను పంటలకు అందించేందుకు నిరంతరం శ్రమిస్తాయని చెప్పారు. భూమి సారవంతమవుతుందన్నారు. కార్యక్రమంలో సీసీ మోహనరావు, మోహిని, తులసి, జయలక్ష్మీ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం ప్రారంభం



కమ్యునిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పల్లివీధిలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ పోతనపల్లి ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, అధికార ప్రతినిధి గుజ్జు జోగారావు, యువజన నాయకుడు పోతనపల్లి హరిప్రసాద్, నాయకులు డబ్బీరు భవానీశంకర్, బోర చంద్రకళ, దున్న సత్యం, బడగల బల్లయ్యనాయుడు, సవర సోమేష్, బోనెల రాము, ఎస్.సింహాచలం, బల్ల శ్రీనివాసరావు, అంబటి ఆనందరావు, గౌరీ త్యాడి, మల్లా రవి పాల్గొన్నారు.

10న ఎస్పీ కప్ టోర్నమెంట్

వజ్రపుకొత్తూరు రూరల్: ఎస్పీ జి.రాధిక ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో నగరంపల్లిలో ఈ నెల 10న మండల స్థాయి ఎస్పీ కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ సీహెచ్.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు, పూర్తి వివరాలకు 63099 90858 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.